నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 17-8-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 13 పేజీలు: 4 వెల: రూ.1/-

కాబూల్‌లోనే చిక్కుకుపోయిన 200 మందికి పైగా భారతీయులు

కాబూల్, ఆగష్టు 16:తాలిబన్ల చేతుల్లోకి వెళ్లి అస్తవ్యస్తంగా మారిన ఆఫ్ఘనిస్థాన్(ంటణఫ్ఘజీనితిబబిజీని)లో ఇప్పటికీ 200 మందికిపైగా భారతీయులు చిక్కుకుపోయారు. వాళ్లను రక్షించడానికి అక్కడికి వెళ్లిన విదేశాంగ శాఖ సిబ్బంది, పారామిలిటరీ సైనికులను కూడా అక్కడి నుంచి వెనక్కి తీసుకురావాల్సి ఉంది. వీళ్లను తీసుకొచ్చే విమానం కాబూల్ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉంది. అయితే తాలిబన్లు కాబూల్‌లో కర్ఫ్యూ విధించడంతో భారత ఎంబసీ నుంచి వాళ్లను ఎయిర్‌పోర్ట్ వరకూ ఎలా తీసుకురావాలో అంతుబట్టడం లేదు. ఇండియన్ ఎంబసీలోని వారికి రక్షణగా వెళ్లిన 100 మంది ఐటీబీపీ సిబ్బంది కూడా అక్కడే ఉన్నారు. ఇప్పటికే కాబూల్ ఎయిర్‌స్పేస్‌ను వాణిజ్య విమానాల కోసం మూసివేశారు.

విదేశాంగ శాఖ అధికారులతో సమావేశమైన కేబినెట్ సెక్రటరీ ఆఫ్ఘన్‌లో చిక్కుకుపోయిన వారిని ఎలా వెనక్కి తీసుకురావాలన్నదానిపై ప్రణాళిక రచించనున్నారు. అయితే తాలిబన్లు కాబూల్‌కు రాకముందే వారిని ఎందుకు అక్కడి నుంచి తరిలించలేకపోయారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దేశం నుంచి ఎలాగైనా బయటపడాలని భావిస్తున్న వేల మంది ఆఫ్ఘన్ పౌరులు.. అక్కడి కాబూల్ ఎయిర్‌పోర్ట్‌కు పోటెత్తుతున్నారు. రన్‌వేపై కనిపించిన ప్రతి విమానం వెంటా పరుగులు పెడుతున్నారు. ఏ విమానం కనిపిస్తే అందులో ఎక్కడానికి ప్రయత్నిస్తున్నారు. దీంతో అక్కడి అధికారులు.. కాబూల్ ఎయిర్‌స్పేస్‌ను మూసివేశారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సీఎం కేసీఆర్ నివాళి

హుజురాబాద్, ఆగష్టు 16: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న దళిత బంధు పథకం ప్రారంభోత్సవం సందర్భంగా శాలపల్లి వేదికపై భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళు లర్పించారు. ఈ వేదికపై దళిత బంధు పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించి.. 15 మంది లబ్దిదారులకు చెక్కులను అందించనున్నారు. ఈ పథకం కింద హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేలకు పైగా దళిత కుటుంబాలకు లబ్ది చేకూరనుంది.

దళితబంధును విజయవంతం చేసే బాధ్యత దళిత యువతదే: సీఎం కేసీఆర్

హుజురాబాద్, ఆగష్టు 16:దళితబంధు విజయం సాధించి తీరుతుందని, దాన్ని మరింత విజయవంతం చేయాల్సిన బాధ్యత దళిత మేధావులు, రచయితలు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువతదేనని సీఎం కేసీఆర్ అన్నారు. 'దళిత బంధును విజయం సాధించితీరుతది. నిన్ననే 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నాం. ఈ 75 ఏండ్లలో భారతదేశంలో ప్రధాని, పార్టీ కానీ దళిత కుటుంబాలను ఆదుకోవాలే, ఇంటికి రూ.10 లక్షలు ఇవ్వాలని ఎవరైనా మాట్లాడారా? కనీసం వాళ్ల మైండ్‌కైనా వచ్చిందా? ఆ దిశగా ఆలోచన చేసిండ్రా? చేయలేదు. ఈ పథకం ఏడాది కిందనే మొదలుకావాలి. కానీ కరోనా వల్ల సంవత్సరం ఆలస్యమైంది. ఐదు రూపాయాలు కూడా ఇవ్వలేనోడు.. ఇప్పుడు ఏదేదో మాట్లాడుతుండు. పక్కన బాంబులు పడ్డట్టు భయపడుతుండ్రు. దళితులు బాగుపడొద్దా. ఎవరెవరికి ఇస్తారో అని చెప్పాలంటుండ్రు. కుండబద్దలు కొట్టి చెబుతాం, అందరికీ ఇస్తాం. దళిత మేధావులు, రచయితలు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువతకు మనవి చేస్తున్నా. ఈ పథకాన్ని విజయవంతం చేసే బాధ్యత మీ మీదనే ఉంది' అని సీఎం తెలిపారు.

మొత్తం మంత్రివర్గం, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు వేదికపై ఉన్నారని, రాష్ట్రంలో ఉన్న మొత్తం అధికారుల తరపున నూటికి నూరు శాతం విజయవంతం చేస్తామని సీఎస్ సోమేశ్ కుమార్ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

ప్రభుత్వ దళిత ఉద్యోగులకూ దళితబంధు వర్తింపు : సీఎం కేసీఆర్

ప్రభుత్వ దళిత ఉద్యోగులకూ దళితబంధును వర్తింపజేస్తామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అన్నారు. ఈఈ సందర్భంగా పథక అమలు తీరును వివరించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.. 'హుజూరాబాద్‌లో ఉన్నటువంటి ప్రతి ఒక్క దళిత కుటుంబానికి రెండు నెలల్లో ఈ డబ్బులు ఇస్తాం. హుజూరాబాద్ కాద అందరికీ ఎందుకు ఇస్తారంటే.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు చేయాలి. 25 ఏండ్ల కింద సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు.. సిద్దిపేట దళిత చైతన్య జ్యోతి అని ప్రారంభించాం. ఇది ఇవాళ్టి కొత్త దుకాణం కాదు. అప్పుడే పాటలు రూపొందించాం. 25 ఏండ్ల నుంచి నా మస్తిష్కంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా అణగారిన, అణిచివేయబడ్డ జాతులు ఎన్నో ఉన్నాయి. భారతదేశంలో దళితుల మాదిరిగా ప్రపంచ వ్యాప్తంగా 165 జాతులు సామాజిక వివక్షకు గురయ్యాయి. అంబేద్కర్ పోరాటం వల్ల అన్ని పదవుల్లో రిజర్వేషన్లు, ఉద్యోగ అవకాశాలు లభించాయి.' అని సీఎం అన్నారు.

'అయినా ఇప్పటికీ సామాజిక వివక్ష ఎదుర్కొంటున్నారు. ఈ బాధ నుంచి విముక్తి కావాలి. ఇవాళ తెలంగాణ నుంచి చేసే పని దేశమంతా వ్యాపించాలి. ఇవాళ మేం చేస్తమంటే అడ్డంకులు సృష్టిస్తున్నారు. రెండు నెలల్లో హుజూరాబాద్‌లో పథకం అమలవుతుంది. మిగతా నియోజకవర్గాల్లో హుజూరాబాద్ దళితులే ఆదర్శం కావాలి. రాష్ట్రంలో 17 లక్షల పైచిలుకు దళిత కుటుంబాలు ఉన్నాయి. రైతుబంధు తరహాలోనే దళిత బంధు వస్తది. గవర్నమెంట్ ఉద్యోగులైన దళిత సోదరులకు కూడా దళిత బంధు వర్తిస్తుంది.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

'ఒకాయనకు 4 ఎకరాల భూమి ఉంటే రైతుబంధు వస్తున్నది. రైతుబంధు లాగే దళిత బంధు వర్తిస్తుంది. ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు చివరి వరుసలో ఉండ తీసుకోవాలి. మన దళితజాతిలో కూడా భూమి, జాగ లేని వాళ్లున్నారు. నెత్తి మీద అప్పులు ఉన్నాయి. అటువంటి వారికి మొట్టమొదటి వరుసలో ఇవ్వాలి. అలా ఇచ్చుకుంటూ పోతాం. ప్రభుత్వ ఉద్యోగులకు దళితబంధు ఇచ్చే హామీ నాది. రెండు పూటలు పస్తులుండే వాళ్లు లక్షల మంది ఉన్నారు. వారు ముందుగా తీసుకోవాలి. అత్యధికంగా జనాభా ఉన్న కులం ఏది అంటే ఎస్సీలే. 75 లక్షల జనాభా ఉంది. అతి తక్కువ ఆస్తులు, భూములు ఉన్న వారు కూడా ఎస్సీలే. ఇది ప్రజాస్వామ్యం అయితే ప్రజలు ప్రభువులు అయితే దళితులు ఎందుకు ప్రభువులుగా లేరు. ఈ వివక్ష ఎన్ని శతబ్దాలు కొనసాగలే. ఇది ఉండకూడదు.' అని సీఎం కేసీఆర్ చెప్పారు.

హైతీ భూకంపం: 1,297కు చేరిన మృతుల సంఖ్య

న్యూఢిల్లీ, ఆగష్టు 16:హైతీలో భారీ భూకంపం దాటికి మృతి చెందిన వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. 1,297కు పెరిగింది. 2,800 మంది గాయపడ్డారు. మరెంతో మంది నిరాశ్రయులయ్యారు. మనుముందు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. శనివారం రోజంతా ప్రకంపనలు వణికించగా, నిన్న తెల్లవారుజామున కూడా భూమి ఆరుసార్లు కంపించింది. ప్రజలు బిక్కుబిక్కుమంటూ రాత్రంతా వీధుల్లోనే గడిపారు. తీరప్రాంత పట్టణమైన లెస్‌కేయస్ తీవ్రంగా దెబ్బతింది. క్షతగాత్రులను ఇక్కడి నుంచి రాజధానికి తరలించేందుకు మాజీ సెనేటర్ ఒకరు ప్రైవేటు విమానాన్ని ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యుల్ని, ఆత్మీయుల్ని పోగొట్టుకున్న వారి రోదనలతో ఎక్కడ చూసినా హృదయవిదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. క్షతగాత్రులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోయాయి.భూకంపం ధాటికి వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. శిథిలాల్లో చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాజధాని పోర్టో ప్రిన్స్‌కు పశ్చిమాన 125 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. 7.2 తీవ్రతతో సంభవించిన ఈ భూకంపం పెను విలయాన్నే సృష్టించింది. కాగా, 2010లో ఇక్కడ సంభవించిన భారీ భూకంపం కారణంగా 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకం: ఉపరాష్ట్రపతి వెంకయ్య

న్యూఢిల్లీ, ఆగష్టు 16: భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయమకమిన ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు అన్నారు. వాజ్‌పేయి మూడో వర్ధంతి సందర్భంగా ఆయన నివాళు లర్పించారు. చక్కటి వాగ్ధాటి, సుపరిపాలనతో ప్రజల గుండెల్లోతనదైన ముద్రవేసుకున్నారని ట్వీట్ చేశారు.

'భారతరత్న, భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి వర్ధంతి సందర్భంగా వారి దివ్యస్మృతికి నివాళులు అర్పిస్తున్నాను. రాజనీతిజ్ఞుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, మేధావి, చక్కటి వాగ్ధాటితోపాటు సుపరిపాలనతో ప్రజల గుండెల్లోతనదైన ముద్రవేసుకున్న వాజ్‌పేయి గారి జీవితం స్ఫూర్తిదాయకం' అని ఉపరాష్ట్రపతి వెంకయ్య తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశారు.

కాబూల్ ఎయిర్‌స్పేస్ మూసివేత

కాబూల్, ఆగష్టు 16: రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ తాలిబన్ల చేతుల్లోకి వెళ్లిపోయిన ఆఫ్ఘనిస్థాన్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా రాజధాని కాబూల్‌లోగగనతలాన్ని మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. దీంతో అక్కడి ఎయిర్‌పోర్ట్ నుంచి ఎలాంటి విమాన రాకపోకలకు అవకాశం లేకుండా పోయింది. అక్కడ మిగిలిపోయిన భారతీయులను తీసుకుంవడానికి సోమవారం మధ్యాహ్నం ఎయిరిండియా విమానాలు అక్కడికి వెళ్లాల్సి ఉంది. అయితే ఎయిర్‌స్పేస్ మూసివేయడంతో ఇప్పుడు అక్కడికి వెళ్లే పరిస్థితి లేదని ఎయిరిండియా వర్గాలు తెలిపాయి.అంతేకాదు అమెరికా నుంచి ఇండి యాకు వస్తున్న పలు ఎయిరిండియా విమానాలను మరో మార్గంలో పంపే అవకాశాలు ఉన్నాయి. షికాగో నుంచి ఢిల్లీ వచ్చే విమానం, శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఢిల్లీ వచ్చే విమానాలను గల్ఫ్ దేశాలకు తరలించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు.

ఎలాగైనా సరే దేశం వదిలి వెళ్లిపోవాలన్న ఉద్దేశంతో ఆదివారం నుంచీ కాబూల్ ఎయిర్‌పోర్ట్‌ను వేల మంది ప్రజలు వస్తున్న విషయం తెలిసిందే. అక్కడి విమానాల్లోకి ఎక్కడానికి జనాలు ఎగబడుతున్నారు. దీంతో అక్కడే ఉన్న అమెరికా దళాలు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చింది.

అట్టడుగు వారికి అత్యున్నత ఆసరా 'దళితబంధు' : మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ , ఆగష్టు 16: అట్టడుగున ఉన్న వారికి అత్యున్నత ఆసరా 'తెలంగాణ దళితబంధు' పథకమని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. అరకొర సాయాలతో దళితుల పురోగతి సాధ్యం కాదని గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. సీఎం దురదృష్టికి దళితబంధు పథకం నిదర్శనం. దళితబంధు తెలంగాణ చరిత్రను తిరగరాసే పథకం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దళితబంధు పథకం కింద రూ. పదిలక్షల ఆర్థిక సాయం ఇవ్వడమే కాదు.. ప్రభుత్వ కాంటాక్టులూ, వ్యాపార లైసెన్సుల్లోనూ దళితులకు కోటా ఇవ్వడం దేశ చరిత్రలోనే ప్రథమం కావడం తెలంగాణకే గర్వకారణమని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన ఈ సామాజిక న్యాయ విప్లవం మునుముందుకు సాగుతుందని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

బ్రహ్మణేతరులను పూజారులుగా నియమించిన స్టాలిన్..

చెన్నై, ఆగష్టు 16:తమిళనాడు సీఎం స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్రాహ్మణులకు మాత్రమే పరిమితమైన దేవాలయాల్లో అర్చకత్వం ఇప్పుడు బ్రాహ్మణేతరులకు కూడా అనుమతినిచ్చింది స్టాలిన్ ప్రభుత్వం. సుశిక్షితులైన 24 మంది బ్రాహ్మణేతరులను పలు పుణ్యక్షేత్రాల్లో అర్చకులుగా నియమించింది. వీరిలో ఐదుగురు షెడ్యూల్ కులాలకు చెందిన వారుగ కాగా, మరో ఆరుగురు ఎంబీసీలు, 12 మంది బీసీలు, ఓసీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి ఉన్నారు. వీరితో పాటు మరో 138 మందిని ఆలయాల్లో పని చేయడానికి నియమించారు. వీరందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేయబోతున్నారు.

సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం.. సీఎంవో సెక్రటరీగా రాహుల్ బొజ్జా!

హైదరాబాద్ , ఆగష్టు 16: దళిత బంధు పథకం ప్రారంభోత్సవ వేదికపై ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎస్సీ సంక్షేమ శాఖ సెక్రటరీగా ఉన్న రాహుల్ బొజ్జాను సీఎంవో సెక్రటరీగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. రాహుల్ బొజ్జా దళితుడే. వాళ్ల నాన్న బొజ్జా తారకం.. ఉద్యమంలో పని చేసిన వారికి న్యాయవాదిగా ఉండే. గొప్ప న్యాయవాది. ఆయన కుమారుడే రాహుల్ బొజ్జా. రాహుల్ బొజ్జా ఎస్సీ వెల్ఫేర్ సెక్రటరీగా ఉండటమే కాదు.. ముఖ్యమంత్రి కార్యాలయంలోనే సెక్రటరీగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాను. ఆయన ఆదేశాలన్నీ అమలు కావాలె. రేపట్నుంచి నా కార్యాలయంలో సెక్రటరీగా ఉంటారు అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

'ప్రవర్తన' ఆధారంగా తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తిస్తాం: రష్యా

కాబూల్, ఆగష్టు 16:ప్రవర్తన ఆధారంగా తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తిస్తామని రష్యా తెలిపింది. తాలిబన్ ప్రభుత్వ పని తీరును గమనించిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నియమించిన ఆఫ్ఘనిస్థాన్ ప్రత్యేక ప్రతినిధి జమీర్ కబులోవ్ ఈ మేరకు సోమవారం చెప్పారు. 'ఆఫ్ఘనిస్థాన్‌లో కొత్త ప్రభుత్వాన్ని గుర్తించడం లేదా గుర్తించకపోవడం అనే దానిపై రష్యా తొందరపడదు. తాలిబాన్ తిరుగుబాటుదారులు నాయకత్వం వహిస్తారని భావిస్తున్నాం' అని అన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సోమవారం అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, తాలిబన్లు బలవంతంగా ఆఫ్ఘనిస్థాన్‌ను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడాన్ని ఐరాసలోని మెజార్టీ సభ్య దేశాలు ఖండించాయి.

మరోవైపు తాలిబన్లు హింసకు పాల్పడవచ్చన భయాందోళనల నేపథ్యంలో ప్రజలు ఆ దేశాన్ని వీడేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆఫ్ఘనిస్థాన్‌లోని రష్యా రాయబారి తాలిబన్ నాయకత్వంతో మంగళవారం సమావేశంకానున్నారు. ప్రధానంగా రష్యా రాయబార కార్యాలయం అధికారులు, సిబ్బంది భద్రతపై తాలిబన్లతో చర్చించనున్నారు.

ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రధాని మోదీ అల్పాహార విందు

న్యూఢిల్లీ, ఆగష్టు 16: హైదరాబాదీ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తో కలిసి ప్రధాని మోదీ ఐస్‌క్రీమ్ తిన్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాలు తెచ్చిపెట్టిన అథ్లెట్లతో పాటు ఆ మహాక్రీడలకు వెళ్లిన బృందంతో ఇవాళ ప్రధాని మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తన నివాసంలో అథ్లెట్లకు ప్రధాని అల్పాహార విందు ఇచ్చారు. ఈ సమయంలో స్టార్ షట్లర్ పీవీ సింధుతో కలిసి ప్రధాని మోదీ ఐస్‌క్రీమ్ తిన్నారు. టోక్యో గేమ్స్ వెళ్లే ముందు అథ్లెట్లతో ముచ్చటించిన సమయంలో.. పతకంతో తిరిగి వచ్చాక ఐస్‌క్రీమ్ తిందామని సింధుతో మోదీ చెప్పిన విషయం తెలిసిందే. దాని ప్రకారమే ఇవాళ మోదీ తన మాట నిలబెట్టుకున్నారు. నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటకు కూడా అథ్లెట్లను ఆహ్వానించిన విషయం తెలిసిందే. ప్రధాని తన ప్రసంగం వేళ అథ్లెట్లపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.

ఇవాళ్టి సన్మాన కార్యక్రమంలో జావెలిన్ త్రో గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రాతోనూ మోదీ ఫోటో దిగారు. వారిద్దరూ పర్సనల్‌గా కాసేపు గడిపారు. తినకు చూర్మ వంటకం ఇష్టమని నీరజ్ చెప్పారు. ఆ డిష్‌ను ఈ కార్యక్రమం కోసం మోదీ చేయించారు. హైదరాబాదీ షట్లర్ పీవీ సింధుతోనూ మోదీ కాసేపు ముచ్చటించారు. టోక్యో బ్యాడ్మింటన్‌లో సింధు బ్రాంజ్ మెడల్ గెలిచిన విషయం తెలిసిందే. ఈ ఈవెంట్‌కు సింధూ రియో పతకాన్ని కూడా తీసుకువచ్చింది. రెండు మెడల్స్ మెడలో వేసుకుని ప్రధాని మోదీతో సింధు ఫోటో దిగింది. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌కు మొత్తం ఏడు మెడల్స్ వచ్చాయి. మెన్స్ హాకీ టీమ్‌తో పాటు నీరజ్ చోప్రా, సింధు, రవికుమార్ దహియా, భజరంగ్ పూనియా, మీరాబాయి ఛాను, లవ్లీనా బోర్గోహైన్ పతకాలు గెలిచారు.

చరిత్రలో నేటినిజం



అంకురాల అభివృద్ధి భారతం

('ఫోర్బ్స్ ఆసియా 100 టు వాచ్' అంకుల సంస్థల జాబితా ఆధారంగా)

సముద్రగర్భ డ్రోన్ టెక్నాలజీ నుంచి అంతరిక్ష వ్యవస్థల వరకు ఆసియా దేశాల్లో తమదైన ఆధునిక డిజిటల్ నైపుణ్యాల వేదికగా ప్రైవేట్ రంగాల్లో రాణిస్తున్న చిన్న కంకెనీలు, అంకుర సంస్థల ప్రగతిని అంచనా వేసిన ప్రముఖ అంతర్జాతీయ ఫోర్బ్స్ సంస్థ '100 టు వాచ్' జాబితాను విడుదల చేసింది. కరోనా మహమ్మారి ప్రళయంలో చితికిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కొన్ని చిన్న కంపెనీలు, అంకుర సంస్థలు గ్రామీణ మారుమూల ప్రాంతాల అనుసంధానం, ఆహార వ్యర్థాలను తగ్గించడం, పట్టణాల్లో రవాణ వ్యవస్థల రద్దీని నియంత్రించడం లాంటి రంగాల్లో విశేష కృషి చేసి ప్రగతి పథంలో నడుస్తున్నాయని ఫోర్బ్స్ వెల్లడించింది. ఆసియాలోని 17 దేశాలు పాల్గొన్న ఈ విశ్లేషణలో బయోటెక్నాలజీ, హెల్త్ కేర్, ఈ-వాణిజ్యం, ఫుడ్ అండ్ హాస్పిటాలిటీ, విద్య ఉద్యోగ నియామకాలు లాంటి పలు రంగాల్లో విస్తృత సేవలు అందిస్తున్న చిన్న అంకుర కంపెనీల పని తీరు, ఆర్థిక ప్రగతి లాంటి అంశాలను పరిగణలోకి తీసుకొని జాబితా తయారు చేశారు. '100 టు వాచ్ లిస్ట్'లో భారత్‌కు చెందిన 22 కంపెనీలు, సింగపూర్‌కు చెందిన 19, హాంకాంగ్‌కు చెందిన 10, ఇండొనేషియాకు చెందిన 09 అంకురాలు చోటు దక్కించుకున్నాయి. చైనా, దక్షిణ కొరియా, మలేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్ లాంటి దేశాల కొన్ని కంపెనీలు కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి.

భారత చిన్న కంపెనీలు, అంకుర సంస్థలు:

ఇండియాకు చెందిన అంకురాలైన ఆక్వాకనెక్ట్ (వ్యవసాయరంగం), బీట్ఓ (బయోటెక్నాలజీ-హెల్త్‌కేర్), బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ (రవాణ), బెట్టర్ ప్లేస్ (ఎడ్యుకేషన్-రిక్రూట్‌మెంట్), బ్రిక్స్ అండ్ బోల్ట్ (కన్‌స్ట్రక్షన్ - ఇంజనీరింగ్), కాపిటల్ ఫ్రెష్ (ఈ-కామర్స్-రిటైల్), కాన్వోసైట్ అనలిటిక్స్ (టెక్నాలజీ), డ్రింక్ ప్రైమ్ (ఫుడ్ - హాస్పిటాలిటీ), ఎంట్రీ సాఫ్ట్‌వేర్ (ఎడ్యుకేషన్ - రిక్రూట్‌మెంట్), పాస్కల్ (వ్యవసాయం), గేమ్‌జోప్ (ఎంటర్‌టైన్‌మెంట్ - మీడియా), గ్రామఫోన్ (వ్యవసాయం), ఐ2ఇ1 (టెక్నాలజీ), లాగ్ 9 మెటీరియల్స్ (టెక్నాలజీ), మేకర్స్ హైవ్ (బయోటెక్నాలజీ - హెల్త్‌కేర్), ఓయే! రిక్షా (లాజిస్టిక్స్ - ట్రాన్స్‌పోర్ట్), ప్లేనిస్ టెక్నాలజీస్ (కన్‌స్ట్రక్షన్ - ఇంజనీరింగ్), క్యూజెన్స్ ల్యాబ్స్ (వ్యవసాయం), సర్వ (ఎడ్యుకేషన్ - రిక్రూట్‌మెంట్), ట్రూమెడ్స్ (బయోటెక్నాలజీ - హెల్త్‌కేర్), టర్టిల్ షెల్ టెక్నాలజీస్ (బయోటెక్నాలజీ - హెల్త్‌కేర్), వధమ్ ఇండియా (ఫుడ్ - హాస్పిటాలిటీ) అనే 20 అంకుర చిన్న కంపెనీ, అంకురాలు చోటు దక్కించుకున్నాయి.

ఫోర్బ్స్ ఆసియాకు అందిన 900 చిన్న కంపెనీలు, అంకురాల ప్రణాళికలు, వాణిజ్య ఆర్థిక ప్రగతి నివేదికలను పరిశీలించి అత్యుత్తమ 100 ప్రైవేట్ కంపెనీల జాబితాను విడుదల చేసింది. 20 మిలియన్ డాలర్ల లోపు వార్షిక టర్నోవర్ చేస్తున్న ఒక ఏడాదికి పైగా అనుభవం ఉన్న సంస్థలను పోటీకి అనుమతించారు. 2018లో స్థాపించబడిన బయోటెక్నాలజీ, హెల్త్‌కేర్ రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్‌కు చెందిన 'మేకర్స్ హైవ్' అంకుర కంపెనీ కూడా ఈ జాబితాలో చోటు పొందడం హర్షదాయకం. మన భారతదేశానికి చెందిన పలు అంకుర కంపెనీలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల కంపెనీలు, ఆర్థికంగా నిలదొక్కుకుంటూ, వ్యాపార రంగాల్లో దూసుకుపోతూ, ప్రపంచ దేశాల జాబితాలో అగ్రభాగాన నిలవాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

స్కూళ్లలో విద్యార్థుల హాజరు శాతం ఎంత?

అమరావతి, ఆగష్టు 16:ఆంధ్రప్రదేశ్ లో పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కూడా తరగతులు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61 వేల 137 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించింది. అన్ని పాఠశాలలో కరోనా నిబంధనలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పాఠశాలల్లో మాస్కు, భౌతికదూరం, థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేసింది. ప్రతి తరగతి గదిలో 20 మంది విద్యార్థులకు మాత్రమే అనుమతించి భోదన చేస్తున్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ మాస్కులు ధరిస్తూ శానిటైజర్ తెచ్చుకుని పాఠశాలలకు రావాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. పాఠశాలల్లోకి వచ్చే ముందు ప్రతి విద్యార్థిని ఉష్ణోగ్రత పరిశీలించిన అనంతరమే తరగతి గదిలోకి అనుమతిస్తున్నారు. ఇవాళ మొదటి రోజు విద్యార్థుల హాజరును బట్టి.. విడిచి రోజు తరగతులను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. కరోనా థర్డ్ వేవ్ ముప్పు ఉందని చెప్పినప్పటికీ కోవిడ్ నిబంధనలు పాటిస్తూనే పాఠశాలల్లో విద్యాభోదన సాగిస్తామని తెలిపారు

మరోవైపు పాఠశాల విద్యలో నేటి నుంచి నూతన విద్యా విధానం అమలు చేస్తున్నారు. పాఠశాల విద్యా వ్యవస్థ ఆరు విభాగాలుగా మారనుంది. పూర్వ ప్రాథమిక విద్య1, 2 శాటిలైట్ ఫౌండేషన్ బడులుగా మారనున్నాయి. ప్రీప్రైమరీ 1,2 సహా ఒకటి, రెండు తరగతులు ఉంటే ఫౌండేషన్, 1 నుంచి 5 తరగతులు ఉంటే ఫౌండేషన్ ప్లస్ గా మారనున్నాయి. 3 నుంచి 8వ తరగతి వరకు ఉంటే ప్రీ హైస్కూల్లు, 3 నుంచి 10వ తరగతి వరకు ఉంటే ఉన్నత పాఠశాలలు, 3 నుంచి 12 వరకు ఉంటే హైస్కూల్ ప్లస్ గా మారాయి.

హర్రాస్‌పెంటలో ఉచిత ఫిజియోథెరపి, యోగా శిబిరం ప్రారంభం

హైదరాబాద్ , ఆగష్టు 16:పేద ప్రజలు ఉచిత వైద్య, యోగా శిబిరాలను సద్వినియోగం చేసుకుని, ఆరోగ్య పరమైన సమస్యలను దూరం చేసుకోవాలని హర్రాస్‌పెంట శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు అన్నారు. ప్రజలకు, భక్తులకు అందుబాటులో ఉండేందుకు హర్రాస్‌పెంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో స్వాతంత్రదినోత్సవం సందర్భంగా 5 వేల చదరపు గజాలతో నిర్మించిన ఉచిత ఫిజియెథెరఫి, వైద్యశిబిరం, యోగా శిబిరం, ఆధ్యాత్మిక పుస్తకాలతో ముస్తాబైన రీడింగ్ రూమ్‌ను ఆదివారం గోపాల్‌రావు, కమిటీ ప్రతినిధులు ప్రారంభించారు.

ఈ వైద్య శిబిరంలో ప్రతిరోజు డాక్టర్లు ఉదయం 9 గంటల నుంచి 1 వరకు అందుబాటులో ఉంటారన్నారు. పేద ప్రజలు పాల్గొని ఆరోగ్య పరమైన ఈసీజీ, బ్లడ్ షుగర్ తదితర ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. పలు రకాల వ్యాధులను రూపుమాపడానికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు.

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ రాజ్‌కుమార్ విగ్, ప్రధాన కార్యదర్శి వీరస్వామి, సభ్యులు సత్యనారాయణ, బి.కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో హాట్ టాపిక్‌గా మారిన ఫ్లెక్సీ.. ఆ ఫ్లెక్సీలో ఏముంది?

హుజురాబాద్, ఆగష్టు 16 :హుజురాబాద్‌లో నేడు దళిత బంధు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ పార్టీ అన్ని దినపత్రికలు, మీడియాలలో భారీ ఎత్తున ప్రకటనలు ఇచ్చింది. మరోవైపు హుజురాబాద్‌లోనూ టీఆర్ఎస్ నేతలు సీఎం కేసీఆర్, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫ్లెక్సీలను భారీగా ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్‌ను దళిత బాంధవుడిగా కొనియాడుతూ గులాబీ పార్టీ నేతలు, కార్యకర్తలు హుజురాబాద్‌లో దారి పొడవునా ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు.అయితే హుజూరాబాద్‌లో దళిత బంధు పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 'దళిత బాంధవుడు' పేరుతో సీఎం కేసీఆర్ మీద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై కలెక్టర్, కరీంనగర్ జిల్లా అని కనిపించింది. ఏకంగా జిల్లా కలెక్టర్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడమేంటని చూసిన వారు ఆశ్చర్యపోతున్నారు. అయితే ఈ ఫ్లెక్సీని నిజంగానే కలెక్టర్ ఏర్పాటు చేయించారా లేదా ఆయన పేరును వాడారా అన్నది తెలియాల్సి ఉంది. ఏదేమైనా ఇప్పుడీ ఫ్లెక్సీ హుజూరాబాద్‌లో చర్చనీయాంశంగా మారింది.

75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కెవిఐసీ 75 రైల్వే స్టేషన్లలో ఖాదీ ఎగ్జిబిషన్ మరియు అమ్మకపు కేంద్రాలను ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగష్టు 16:75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ (కేవిఐసీ) దేశంలోని 75 ప్రధాన రైల్వే స్టేషన్లలో ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ స్టాల్‌లను ఏర్పాటు చేసింది. ఏడాది పాటు అంటే 2022 స్వాతంత్ర్య దినోత్సవం వరకు ఈ స్టాల్స్ కొనసాగుతాయి. "ఆజాది కా అమృత్ మహోత్సవ్" లో ఈ కార్యక్రమం ఒక భాగం.

ఈ ఖాదీ స్టాల్స్ 75 రైల్వే స్టేషన్లలో శనివారం ప్రారంభించబడ్డాయి. న్యూ ఢిల్లీ, సిఎస్‌టిఎం ముంబై, నాగ్‌పూర్, జైపూర్, అహ్మదాబాద్, సూరత్, అంబాలా కంటోన్మెంట్, గ్వాలియర్, భోపాల్, పాట్నా, ఆగ్రా, లక్నో, హౌరా, బెంగళూరు, ఎర్నాకుళం మరియు ఇతరుల ప్రధాన రైల్వే స్టేషన్లు ఇందులో ఉన్నాయి. ఈ స్టాల్‌లో ఒక నిర్దిష్ట ప్రాంతం లేదా రాష్ట్రానికి చెందిన వివిధ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులైన ఫాబ్రిక్, రెడీమేడ్ వస్త్రాలు, ఖాదీ సౌందర్య ఉత్పత్తులు, తినే పదార్థాలు, తేనె, కుండలు మొదలైనవి అందుబాటులో ఉంటాయి. ఖాదీ చేతివృత్తుల వారికి వారి చేతిపనుల ఉత్పత్తులను విక్రయించడానికి మరియు ప్రోత్సహించడానికి ఇది పెద్ద మార్కెటింగ్ వేదికను అందిస్తుంది.

కెవిఐసీ ఛైర్మన్ శ్రీ వినై కుమార్ సక్సేనా ఈ చొరవను స్వాగతించారు. రైల్వేలు మరియు కెవిఐసీల ఈ సమిష్టి కృషి ఖాదీ కళాకారులను శక్తివంతం చేస్తుంది. "ఈ 75 రైల్వే స్టేషన్‌లలోని ఖాదీ స్టాల్‌లు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులను ఆకర్షిస్తాయి మరియు తద్వారా విస్తృత శ్రేణి ఖాదీ ఉత్పత్తులను ప్రాచుర్యం పొందడంలో సహాయపడతాయి. ఇది "స్వదేశీ" ని ప్రోత్సహించడమే కాకుండా ప్రభుత్వం యొక్క "వోకల్ ఫర్ లోకల్" చొరవను బలపరుస్తుంది "అని సక్సేనా చెప్పారు.

కోట్లు విలువైన 11 లగ్జరీ కార్లు సీజ్

హైదరాబాద్ , ఆగష్టు 16:హైదరాబాద్ లో ట్యాక్స్ లు చెల్లించకుండా తిరుగుతున్న విదేశీ కార్లపై రవాణాశాఖ కొరడా ఝుళిపించింది. అక్రమంగా తిరుగుతున్న 11 ఖరీదైన కార్లను సీజ్ చేసింది. పన్ను ఎగవేస్తూ హైదరాబాద్‌లో యథేచ్ఛగా తిరుగుతున్న లగ్జరీ కార్ల యజమానులపై దృష్టి సారించిన రవాణాశాఖ.. ఆరు నెలలుగా నగరంలో తిరుగుతున్న లగ్జరీకార్లపై నిఘా పెట్టింది. ఈ క్రమంలో రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పాపారావు నేతృత్వంలో చర్యలకు ఉపక్రమించారు. 40 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు, మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఏకకాలంలో పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా తిరుగుతున్న 11 లగ్జరీ కార్లను సీజ్ చేశారు. ఈ 11 వాహనాల నుంచి ప్రభుత్వానికి రూ. 5 కోట్ల నుంచి 8 కోట్ల వరకు పన్నుల రూపంలో రావాల్సి ఉందని అధికారులు తెలిపారు.

సీజ్ చేసిన వాహనాల్లో మెర్సిడెస్ బెంజ్, మాసరట్టి, ఫెరారీ, రోల్స్ రాయిస్, బీఎండబ్ల్యూ, లంబొర్గిని తదితర ఖరీదైన కార్లు ఉన్నాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఖరీదైన కార్లకు 2వందల శాతం వరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనల ప్రకారం పత్రాలు పరిశీలించి ట్యాక్స్ వసూలు చేసిన తర్వాత ఆ కార్లను యజమానులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. పన్నులు చెల్లించకుండ తిరుగుతున్న వాహనాలను ఉపేక్షించబోమని రవాణాశాఖ అధికారులు స్పష్టం చేశారు రవాణా శాఖ చరిత్రలో ఇలాంటి దాడులు జరగడం ఇదే తొలిసారి.

సేవా భావంతో వైద్యం అందించాలి : హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు

హైదరాబాద్ , ఆగష్టు 16:అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, మెరుగైన పరిజ్ఞానం కలిగిన వైద్యులతో ఓజోన్ దవాఖాన ప్రారంభించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం బొల్లారం రైతు బజార్ ఎదురుగా ఓజోన్ దవాఖాన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో వైద్యం అందించాలని సూచించారు.

సాధారణ ప్రజలకు అందుబాటు ధరల్లోనే నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్, ప్రభుత్వ చీఫ్ ఆపరేటింగ్ అధికారి శ్రీనివాస్ శ్రీరాముల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అక్కసు.. దళితులను అడ్డుకున్న హస్తం నేతలు

హుజురాబాద్, ఆగష్టు 16: దళిత బంధు పథకం కాంగ్రెస్ శ్రేణుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. అద్భుతమైన పథకానికి సీఎం కేసీఆర్ అంకురార్పణ చేస్తుండటంతో.. తమ పునాదులు కదిలిపోతున్నాయని ఉలిక్కిపడుతున్నారు. ఎలాగైనా దళిత బంధు పథకాన్ని ఆపాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు కుట్రలకు పాల్పడుతున్నారు.

దళిత బంధు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్తున్న దళితులను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. వీణవంక మండల కేంద్రం నుంచి దళితులతో బయల్దేరిన బస్సుకు కాంగ్రెస్ శ్రేణులు అడ్డుగా వెళ్లారు. ఆ బస్సును ముందుకు కదలనివ్వకుండా అడ్డుకున్నారు. దళిత బంధుపై కాంగ్రెస్ నాయకులు అక్కసు వెళ్లగక్కుతూ.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు.

ఈ పథకాన్ని అడ్డుకునే వారంతా దళిత ద్రోహులేనని దళితులు మండిపడ్డారు. నోటికాడి ముద్దను గుంజుకునే కుట్రలకు పాల్పడుతున్న దళితద్రోహులను వదిలిపెట్టబోమని, అలాంటివారికి రాజకీయంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

రూ.47 వేలు దాటిన బంగారం ధర.. భవిష్యత్తులో భారీగా పెరిగే అవకాశం..!

న్యూఢిల్లీ, ఆగష్టు 16: దేశంలో బంగారం ధరలు (ఉసిశ్రీట జూతీతిఇవ) మళ్లీ పుంజుకుంటున్నాయి. ఇప్పటివరకు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు గత రెండుమూడు రోజుల నుంచి వరుసగా పెరుగుతున్నాయి. 24 క్యారట్ బంగారం ఇవాళ ఏకంగా రూ.47 వేల మార్కును దాటింది. సోమవారం ఉదయం 9.20 గంటలకు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్) మార్కెట్‌లో అక్టోబర్ గోల్డ్ కాంట్రాక్ట్‌లు 0.14 శాతం పుంజుకుని తులం 24 క్యారట్ బంగారం ధర రూ.47,006కు చేరింది. అయితే వెండి ధర మాత్రం ఇవాళ తగ్గింది. వెండి సెప్టెంబర్ ఫ్యూచర్ 0.06 శాతం పడిపోయి కిలో వెండి ధర రూ.63,203కు తగ్గింది.

అయితే బంగారం ధరలు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉన్నదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్ పరిణమాలు దేశంలో బంగారం ధర పెరుగడానికి కారణమయ్యే అవకాశం ఉన్నదని వారు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకున్నందువల్ల ఆ ప్రభావం అంతర్జాతీయ వాణిజ్యంపై పడుతుందని, ఆ ఎఫెక్ట్ కొన్ని నెలలపాటు కొనసాగే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో అధికారంలో చేజిక్కించుకున్న తాలిబన్‌లు తీసుకోబోయే నిర్ణయాలు గల్ఫ్ దేశాలను ప్రభావితం చేయనున్నాయని, దాంతో చమురు ధరల్లో హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటాయని నిపుణులు అంచనా కడుతున్నారు. అదేగనుక జరిగితే అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదొడుకులకు లోనవుతాయని, దాంతో మదుపరులు సురక్షితమైనదిగా భావించి బంగారంపై పెట్టుబడులు పెడుతారని అంటున్నారు.

భార్య ఎదుటే బాలికపై లైంగిక దాడి : కోర్టు ఉత్తర్వులతో దంపతులపై కేసు నమోదు!

లక్నో, ఆగష్టు 16:: యూపీలో మహిళలు, బాలికలపై లైంగిక దాడి ఘటనలకు బ్రేక్ పడటం లేదు. కౌశంబి గ్రామంలో 16 ఏండ్ల దళిత బాలికపై భార్య సమక్షంలోనే ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో న్యాయస్థానం ఆదేశాల మేరకు దంపతులపై కేసు నమోదు చేశారు. నిందితులపై బాధితురాలి తల్లి పశ్చిమ సరీరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ ఏడాది జనవరి 14న నిందితుడి భార్య బాలికను తన భర్తకు అప్పగించగా అతడు భార్య సమక్షంలోనే బాధితురాలిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని వారు బాధితురాలి కుటుంబసభ్యులను హెచ్చరించారు.

పోలీసులు ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడంతో మహిళ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. న్యాయస్థానం ఉత్తర్వులతో నిందితులైన దంపతులపై కేసు నమోదు చేశామని వారిని అరెస్ట్ చేసేందుకు గాలిస్తున్నామని స్టేషన్ అధికారి సర్వేష్ సింగ్ వెల్లడించారు.

టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ.. మల్కాజిగిరిలో టెన్షన్ వాతావరణం

హైదరాబాద్ , ఆగష్టు 16:బీజేపీ కార్పొరేటర్‌పై దాడికి నిరసనగా బీజేపీ పిలుపునిచ్చిన బంద్ తో మల్కాజిగిరిలో ఉద్రిక్త పరిస్థితిలు ఉన్నాయి. మల్కాజిగిరిలో టెన్షన్ వాతావరణ నెలకొంది. పోలీసుల బందోబస్తు మధ్య మల్కాజిగిరి లో ప్రశాంతంగా బంద్ కొనసాగుతోంది. బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ పై టీఆర్ఎస్ కార్యకర్తల దాడికి నిరసనగా అందరూ బంద్ లో పాల్గొనాలని బీజేపీ పిలుపునిచ్చింది. బంద్ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బీజేపీ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు.

కాగా, మల్కాజ్‌గిరిలో పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. జెండా ఆవిష్కరణ జరుగుతోన్న సమయంలో బీజేపీ, టీఆర్ఎస్ కార్యకర్తలు గొడవకు దిగారు. ఈ క్రమంలోనే పలువురు కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కార్పొరేటర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆయనను ఆస్పత్రిలో చేర్పించారు.

బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ పై దాడి చేశారన్న అభియోగంతో పోలీసులు ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 307, 323, 324, 143, 147, 149 సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మైనంపల్లి సహా మరో 15 మంది కార్యకర్తలపై కేసు నమోదు అయింది.

పక్కా ప్రణాళిక ప్రకారమే తనపై ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా తమపై దాడి చేశారని మల్కాజిగిరి బీజేపీ కార్పొరేటర్ ఊరపల్లి శ్రావణ్ ఆరోపించారు. జెండా వందనం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగురవేసేందుకు వచ్చిన ఎమ్మెల్యేను నమస్తే అన్నా మర్యాదగా పలకరిస్తే? టీఆర్ఎస్ నేతలు రౌడీల్లా ప్రవర్తించారని మండిపడ్డారు. తనను రక్షించేందుకు యత్నించిన బీజేపీ కార్పొరేటర్లు గున్నాల సునీతాయాదవ్, రాజ్యలక్ష్మిని చీరలను పట్టుకొని లాగి, తొసేసి దుర్భాషలాడి, బీజేపీ కార్యకర్తలపై టీఆర్ఎస్ గుండాలు దాడి చేశారని ఆయన ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యే అవినీతి, అతడి అనుచరుల అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించడంతో పాటు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందువల్లనే నాపై ఎమ్మెల్యే కక్ష కట్టారని శ్రావణ్ పేర్కొన్నారు.

మరోవైపు తమ జోలికి వస్తే తిరిగి దాడి చేస్తామని ఎమ్మెల్యే మైనంపల్లి బీజేపీ నాయకులను హెచ్చరించారు. మల్కాజిగిరిలో ప్రశాంత వాతావరణాన్ని బీజేపీ నాయకులు కలుషితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ జోలికి వస్తే చేతులు కట్టుకుని కుర్చోమని.. తిరిగి దాడి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

కర్నూలులో వెరైటీ పెళ్లి.. వధూవరులు లేకుండానే..

కర్నూలు, ఆగష్టు 16:పెళ్లంటే ఆకాశమంత పందిరి.. భూదేవి అంత చాపలు పరిచేసి కోట్లు ఖర్చు కుమ్మరించేవారు. విందు, చుట్టాలు, వందలాది కాదు వేలాది మందికి భోజనాలు, అంగరంగ వైభవంగా జరుగుతుంటాయి. లక్షలు ఖర్చుచేసి పెద్ద కల్యాణ మండపాలు తీసుకునేవారు. కానీ ఇప్పుడు కరోనా దెబ్బతో పెళ్లిళ్లే కాదు.. పండుగలు పబ్బాలను కూడా తక్కువ మందితో దగ్గరి స్నేహితులతోనే చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చేసింది. ఇప్పుడు కరోనా కారణంగా వివాహాలు కూడా ఆన్ లైన్ లో జరుగుతున్నాయి. చివరికి పెళ్లికొడుకు, పెళ్లి కూతురు ఇద్దరూ మండపంలో లేకున్నా.. పెళ్లి తంతు జరుగుతోంది. ఆన్ లైన్ లో పెళ్లి చేసుకొని డిజిటల్ లో అందరికీ చూపిస్తున్నారు. ఈ విచిత్ర సంఘటన కర్నూలు జిల్లాలో జరిగింది.

కర్నూలు జిల్లాకు చెందిన మధుసూదన్ రెడ్డి, శైలజారెడ్డి దంపతుల కుమార్తె రజితకు.. నల్గొండకు చెందిన వెంకట్రామిరెడ్డి, కవిత దంపతుల కుమారుడు దినేష్ రెడ్డితో వివాహం జరిపించాలని రెండేళ్ల క్రితం పెద్దలు నిర్ణయించారు. కానీ రజిత, దినేష్ ఇద్దరూ ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేస్తున్నారు. కరోనా కారణంగా వారు ఆస్ట్రేలియా నుండి భారత్‌కి వచ్చే అవకాశం లేదు. అలాగే రజిత తల్లిదండ్రులు సైతం ఆస్ట్రేలియా వెళ్లలేని పరిస్థితి. ఇప్పటికే కరోనా కారణంగా వివాహం ఆలస్యం కావడంతో ఇక చేసేదేం లేక ఆన్‌లైన్లో తంతు జరిపించారు. వధూవరులిద్దరూ ఆస్ట్రేలియా నుంచి పెళ్లి చేసుకోగా.. వారి ఆత్మీయులు, బంధుమిత్రులు కర్నూలులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆన్‌లైన్లో వారి పెళ్లిని తిలకించారు.

గుంటూరు ఘటనపై సీఎం ఆరా.. బాధిత కుటుంబానికి రూ.10లక్షల పరిహారం

గుంటూరు,ఆగష్టు 16:గుంటూరులో బీటెక్ విద్యార్థిని రమ్య హత్య ఘటనపై సీఎం వైయస్.జగన్ ఆరా తీశారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 'దిశ' కింద వేగంగా చర్యలను తీసుకుని దోషికి కఠినశిక్ష పడేలా చేయాలన్నారు. ఘటన వివరాలు తెలియగానే హోంమంత్రి ఆస్పత్రికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారని, ఆ కుటుంబానికి అండగా నిలబడతామంటూ భరోసా ఇచ్చిన విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని., పరిహారంగా రూ.10లక్షలు ఆకుటుంబానికి ఇవ్వాలని సీఎం ఆదేశించారు.గుంటూరు జిల్లా కాకాణిలో జరిగిన ఘటన దురదృష్టకరమని సీఎం జగన్ అన్నారు. విద్యార్థిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసి, బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హోమీ సీఎం ఇచ్చారు.

పేదలకు వైద్య సేవలు విస్తృత పరచాలి : జస్టిస్ సీవీ రాములు

హైదరాబాద్ , ఆగష్టు 16:పేదలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ లోకాయుక్త జస్టిస్ సి.వి.రాములు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పీపుల్స్ హెల్త్ ఆర్గనైజేషన్, సీజన్స్ హాస్పిటల్, డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో డీడీకాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డాక్టర్లు సేవాదృక్పథంతో వైద్యం అందించాలని సూచించారు.

కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ హరిచరణ్, ప్రధాన కార్యదర్శి డా.విజయచరణ్, డీడీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డా.ఎన్.గౌతంరావు, పి.గోవర్ధన్‌రెడ్డి, రాజిరెడ్డి, పుట్ట పాండురంగయ్య, వీణా డిగ్గికర్, సుబ్బారెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వింగ్ కమాండర్ ఉత్తర కుమార్ (27689)కు ఫ్లైయింగ్ (పైలట్)లో రాష్ట్రపతి చేతులమీదుగా వాయు సేనా పతకం

న్యూఢిల్లీ, ఆగష్టు 16:వింగ్ కమాండర్ ఉత్తర కుమార్ (27689) ఫ్లయింగ్ (పైలట్) జూలై 2017 నుండి సుఖోయ్ -30 ఓఐఎ స్క్వాడ్రన్‌లో పైలట్.

04 ఆగస్టు 2020 న, వింగ్ కమాండర్ ఉత్తర కుమార్‌కు ఎయిర్ టు ఎయిర్ రీఫ్యూయలింగ్ ఇన్‌స్ట్రక్షనల్ సోర్టీని ఫ్లై చేయడానికి అధికారం లభించింది. మిషన్ సమయంలో, ఇంధనం నింపే గొట్టం మరో ఎస్యు-20 ఎంకేఐ పాడ్ నుండి విడిపోయింది, విరిగిన గొట్టం విమానం వైపు కొట్టడంతో పందిరి మరియు ఎయిర్‌ఫ్రేమ్‌ని తీవ్రంగా ప్రభావితం చేసింది; గొట్టం పగలడం వల్ల ప్రధాన ఎయిర్ క్రాఫ్ట్ ఇంధనం లీక్ అయింది. మరొక విమానం పరిసరాల్లో ఆకస్మిక విమాన డోలనాలతో కూడిన తెలియని అత్యవసర పరిస్థితిని ఎదుర్కొన్నప్పటికీ, వింగ్ కమాండర్ ప్రశాంతంగా పరిస్థితిని అంచనా వేశాడు. పూర్తి నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ఇంధన లీకేజీని నిలిపివేసి, సురక్షితంగా బయటపడే కొన్ని చర్యలు తీసుకోవాలని అతను వెంటనే ప్రధాన ఎయిర్ క్రాఫ్ట్ సిబ్బందికి సూచించాడు.

విమానాన్ని నియంత్రించడానికి విమానాన్ని పైలట్ చేయడానికి అసాధారణమైన ఎగిరే నైపుణ్యం అవసరం,.వింగ్ కమాండర్ త్తమ ఫ్లైయింగ్ నైపుణ్యాలను సాధించాడు, విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసే విధానంపై అసాధారణ నియంత్రణ ఇన్‌పుట్‌లను ఇచ్చాడు. ల్యాండింగ్ తరువాత, గొట్టం అండర్ క్యారేజ్ డోర్‌తో చిక్కుకున్నట్లు కనుగున్నారు. అగ్ని గణనీయంగా పెరిగింది. ప్రాణాలను ప్రమాదంలో పడేసే తరుణంలో పైలట్‌లు ఇద్దరూ బయట పడ్డారు, వింగ్ కమాండర్ ఆదర్శవంతమైన ధైర్యం, పైలటింగ్ నైపుణ్యాలు అతని విమానాన్ని మాత్రమే కాకుండా ఇతర విమానాలను కూడా సురక్షితంగా కాపాడగలగడం కీలకమైనది. .

అధికారులు ,సిబ్బంది పూర్తి స్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా పనిచేయాలి..!

-జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు.

సంగారెడ్డి, ఆగస్టు 16 (నేటినిజం ప్రతినిధి) 75 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగ దనుల పోరాట ఫలితంగా స్వాతంత్రం సిద్ధించి, అందరం స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామన్నారు. జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత కొద్ది కాలంగా కోవిడ్ కారణంగా ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలందించ లేక పోయామని, ఇప్పుడిప్పుడే కోవిడ్ నుండి బయట పడుతున్నామని, ఇకనుండి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలలో ఆత్మవిశ్వాసం,ధైర్యం నింపేలా ఉన్నత స్థాయి అధికారి మొదలుకొని కింది స్థాయి అధికారి వరకు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు.

కోవిడ్ మొదటి ,రెండవ వే వ్ లను పటిష్టమైన చర్యలతో ఎదుర్కొని జిల్లా సురక్షితంగా బయటపడిందని అన్నారు. జిల్లాలో 3.50 లక్షల మందికి వాక్సినేషన్ వేయడం జరిగిందన్నారు.

మూడవ వేవ్ ముప్పు ఉందన్న పరిశీలకుల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తులై నిబంధనలను యధావిధిగా పాటించాలని సూచించారు. వ్యాక్సిన్ తీసుకోవడం, జాగ్రత్తలు పాటించడమే కొవిడ్ కు మందన్నారు. జిల్లాను కోవిడ్ రహిత జిల్లాగా రూపొందించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి రాధికా రమణి, జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దార్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కారు-లారీ ఢీ.. ఇద్దరు మృతి

అమరావతి, ఆగష్టు 16:ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం మిట్టమీదిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ-కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతినటంతో కారులోనే రెండు మృతదేహాలు ఇరుక్కుపోయాయి. మృతులు మార్కాపురంవాసులుగా తెలిసింది. కంభం నుంచి మార్కాపురం వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీటెక్ విద్యార్థిని రమ్య హత్య కేసులో నిందితుడి అరెస్ట్: డీజీపీ సవాంగ్

గుంటూరు, ఆగష్టు 16:గుంటూరులో సంచలనం సృష్టించిన బీటెక్ స్టూడెంట్ రమ్య హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు డీజీపీ గౌతమ్ సవాంగ్ తెలిపారు. రమ్య హత్య ఘటన అత్యంత దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. సీసీటీవీ దృశ్యాలు ఆధారంగా నిందితుడిని గుర్తించామని డీజీపీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో స్థానికుల సమాచారం అత్యంత కీలకమైందని ఆయన తెలిపారు. ఆ సమాచారం ఆధారంగానే నిందితుడిని తొందరగా పట్టుకున్నామన్నారు. నిందితుడిని గుంటూరు అర్బన్ పోలీసులు అరెస్టు చేసినట్లు డీజీపీ ప్రకటించారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సామాజిక మాధ్యమాలలో ఏర్పడే పరిచయాల పట్ల యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సవాంగ్ సూచించారు. యువతులు, మహిళలపై దాడులకు పాల్పడితే కఠినమైన శిక్షలు తప్పవని డీజీపీ సవాంగ్ హెచ్చరించారు. ఇటువంటి దాడులను రాజకీయ కోణంలో చూడొద్దని కోరారు. ఘటన జరిగిన వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేసిన గుంటూరు అర్బన్ పోలీసులను డీజీపీ అభినందించారు. మహిళల రక్షణకు అహర్నిశలు శ్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాగా రమ్య మృతదేహానికి జీజీహెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించి డెడ్‌బాడీని తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా రమ్య మృతదేహం తరలిస్తున్న వాహనాన్ని టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. రమ్యను హత్య చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు, టీడీపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది.

ఏపీలో అందుకే స్కూళ్లు తెరిచాం: సీఎం జగన్



అమరావతి, ఆగష్టు 16:ఏపీ వ్యాప్తంగా నేడు స్కూళ్లు తెరుచుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రెండో విడత కింద మనబడి నాడు-నేడు పాఠశాలలను ప్రారంభించింది. ఈ మేరకు తూ.గో. జిల్లా పర్యటనలో భాగంగా పి.గన్నవరం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. తరగతి గదిలోని గ్రీన్ బోర్డుపై 'ఆల్ ద వెరీ బె?స్ట్' అని రాసి సీఎం జగన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హైస్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు.

స్కూళ్లు తెరవాలని నిపుణులు చెబుతున్నారని, అందుకే రాష్ట్రంలో బడులు ప్రారంభించామని సీఎం జగన్ తెలిపారు. కోవిడ్ పాజిటివిటీ రేటు 10 శాతం కన్నా తక్కువగా ఉన్న.. గ్రామ సచివాలయాలు యూనిట్‌గా తీసుకుని స్కూళ్లను ప్రారంభించామని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసి రెండెళ్లవుతుందని, కోవిడ్ ప్రోటోకాల్స్‌తో పాఠశాలలు ప్రారంభించామని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా పేదల కోసమేనన్న సీఎం.. విద్యార్థుల భవిష్యత్ కోసం మేనమామలాగా పనిచేస్తున్నామన్నారు. విద్యార్థుల విషయంలో ఎక్కడా రాజీపడటంలేదని సీఎం జగన్ తెలిపారు.

చలో హుజురాబాద్: బస్సు యాత్రను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

ఆదిలాబాద్, ఆగష్టు 16: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకాన్ని సీఎం కేసీఆర్ హుజూరాబాద్‌లో ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో దారులన్నీ హుజూరాబాద్ వైపు వెళ్తున్నాయి. నిర్మల్ నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, దళిత సోదరులు ప్రత్యేక బస్సులో తరలి వస్తున్నారు.

ఈ బస్సు యాత్రను నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో దళిత సోదరులు హుజూరాబాద్‌కు బయలుదేరారు.

మంత్రి మల్లా రెడ్డి భారీ కాన్వాయ్‌తో సభాస్థలికి పయణమయ్యారు.

మేడ్చల్ నియోజకవర్గం నుంచి 500 వాహనాల్లో హుజూరాబాద్‌కు వెళ్తున్నారు. మునుగోడు నియోజకర్గం నుంచి భారీగా దళితులు హుజూరాబాద్ సభకు బయల్దేరారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు.

హుజూరాబాద్ నియోజకవర్గంలోని శాలపల్లి ఇందిరానగర్‌లో దళితబంధు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. 15 మంది లబ్ధిదారులకు దళితబంధు మూజూరు పత్రాలు పంపిణీ చేస్తారు. సభకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తిచేశారు.

75 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గైటీ మరియు ఫర్వర్‌తో జరుపుకున్న జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ, ఆగష్టు 16:గనుల మంత్రిత్వ శాఖ పరిధిలోని దేశంలోని ప్రధాన జియో సైంటిఫిక్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ అయిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా భారత స్వాతంత్ర్య 75 వ వార్షికోత్సవాన్ని ఈరోజు కోల్‌కతాలోని సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఉత్సాహంగా జరుపుకుంది.

ఈ కార్యక్రమంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ శ్రీ రాజేంద్ర సింగ్ గార్భల్, అదనపు డీజీ డాక్టర్ ఎస్. రాజు మరియు అదనపు డీడీ శ్రీ మహదేవ్ మారుతి పొవార్ మరియు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కొవిడ్-19 ప్రోటోకాల్‌ను పాటిస్తూ ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

శ్రీ గార్భల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీ గార్భల్ తన ప్రసంగంలో బ్రిటిష్ పాలన నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి తమ ప్రాణాలను త్యాగం చేసిన మన స్వాతంత్ర్య సమరయోధుల కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ స్వేచ్ఛను పెంపొందించడానికి మరియు జాతి పురోగతికి మార్గం సుగమం చేయడానికి మనం తీవ్రంగా కృషి చేయాలని ఆయన నొక్కిచెప్పారు.

''జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సాంప్రదాయ ఖనిజ అన్వేషణ కార్యకలాపాలతో పాటు ఖనిజ అన్వేషణలో నేషనల్ ఏరో జియోఫిజికల్ మ్యాపింగ్ మరియు శాటిలైట్ ఆధారిత టెక్నిక్‌ల వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను చేపట్టింది. సంస్థ కూడా ముందుకు వెళ్లి జియో హజార్డ్ మరియు పబ్లిక్ గుడ్ సైన్సెస్ స్టడీస్‌లను జోడించింది. ఇది అనేక ఖనిజ బ్లాక్‌లను గుర్తించడంలో విజయం సాధించింది మరియు వేలం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలను అందజేసింది " అని శ్రీ గార్భల్ తన ప్రసంగంలో అన్నారు.

గత 75 సంవత్సరాలలో దేశం సాధించిన గణనీయమైన అభివృద్ధి గురించి శ్రీ గార్భల్ మాట్లాడారు. టెక్నాలజీ రంగంలో కూడా భారతదేశం అగ్రగామిగా నిలిచిందని ఆయన నొక్కి చెప్పారు. ఉపగ్రహాలను/రోవర్లను చంద్ర/అంగారక యాత్రలకు మరియు బాహ్య అంతరిక్షానికి పంపడం స్వాతంత్ర్యానంతర కాలంలో జరిగిన సాంకేతిక అభివృద్ధి గురించి తెలియజేస్తుంది.

కోల్‌కతాలోని జీఎస్ఐ క్యాంపస్‌లో డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజేంద్ర సింగ్ గార్భల్, అదనపు డీజీ డా. ఎస్. రాజు మరియు అదనపు డీజీ శ్రీ మహదేవ్ మారుతి పొవార్ ద్వారా 75 మొక్కలు నాటిన అనంతరం కార్యక్రమం ముగిసింది.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) 1851 లో ప్రధానంగా రైల్వే కోసం బొగ్గు నిక్షేపాలను కనుగొనడానికి ఏర్పాటు చేయబడింది. అనంతరం అనేక సంవత్సరాలుగా జీఎస్ఐ దేశంలోని వివిధ రంగాలలో అవసరమైన భౌగోళిక విజ్ఞాన సమాచార భాండాగారంగా ఎదగడమే కాకుండా అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన భౌగోళిక శాస్త్రీయ సంస్థ హోదాను సాధించింది. దీని ప్రధాన విధులు జాతీయ భౌగోళిక సమాచారం మరియు ఖనిజ వనరుల అంచనాను సృష్టించడం మరియు నవీకరించడం. ఈ లక్ష్యాలు గ్రౌండ్ సర్వేలు, గాలి ద్వారా మరియు సముద్ర సర్వేలు, ఖనిజ ప్రాస్పెక్టింగ్ మరియు పరిశోధనలు, బహుళ భౌగోళిక, సాంకేతిక, మరియు పర్యావరణ ప్రమాదాల అధ్యయనాలు, హిమానీశాస్త్రం, భూకంప టెక్టోనిక్ అధ్యయనం మరియు ప్రాథమిక పరిశోధన ద్వారా సాధించబడతాయి.

జీఎస్ఐ యొక్క ముఖ్య పాత్ర విధానపరమైన నిర్ణయాలు, వాణిజ్య మరియు సామాజిక-ఆర్థిక అవసరాలపై దృష్టి, నిష్పాక్షిక మరియు తాజా భౌగోళిక నైపుణ్యం మరియు అన్ని రకాల భౌగోళిక సమాచారాన్ని అందించడం. జీఎస్ఐ భారతదేశంతో పాటు ఆఫ్‌షోర్ ప్రాంతాల ఉపరితలం మరియు భూగర్భం నుండి పొందిన అన్ని భౌగోళిక ప్రక్రియల క్రమబద్ధమైన డాక్యుమెంటేషన్‌పై కూడా దృష్టి పెడుతుంది. జియోఫిజికల్ మరియు జియోకెమికల్ మరియు జియోలాజికల్ సర్వేలతో సహా తాజా మరియు అత్యంత ఖర్చుతో కూడుకున్న టెక్నిక్స్ మరియు మెథడాలజీలను ఉపయోగించడం ద్వారా సంస్థ ఈ కార్యక్రమాలను నిర్వర్తిస్తుంది.

ప్రాదేశిక డేటాబేస్‌ల (రిమోట్ సెన్సింగ్ ద్వారా పొందిన వాటితో సహా), నిర్వహణ, సమన్వయం మరియు వినియోగం ద్వారా సర్వే మరియు మ్యాపింగ్‌లో జీఎస్ఐ ప్రధాన సామర్థ్యం నిరంతరం మెరుగుపరచబడుతుంది. ఇది 'రిపోజిటరీ' లేదా 'క్లియరింగ్ హౌస్' గా పనిచేస్తుంది. జియో-ఇన్ఫర్మేటిక్స్ రంగంలో ఇతర వాటాదారుల సహకారం మరియు సమన్వయంద్వారా భౌగోళిక సమాచారం మరియు ప్రాదేశిక డేటా వ్యాప్తి కోసం తాజా కంప్యూటర్ ఆధారిత సాంకేతికతలను ఉపయోగిస్తుంది.

పాలకుల అరాచకాలపై తిరగబడిన వీరుడు సర్వాయి పాపన్న..

హైదరాబాద్ , ఆగష్టు 16:అన్ని కులాలను, మతాలను ఏకం చేసి ఆనాటి పాలకుల అరాచకాలపై తిరుగుబాటు చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల నాయకుడైన ఆయన జయంతి సబ్బండ వర్గాల ప్రజలకు పండుగ రోజని చెప్పారు. సర్వాయి పాపన్న 371వ జయంతి సందర్భంగా చిక్కడపల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి మంత్రి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ ఆశయాలను సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్నారని చెప్పారు. తాటి, ఈత చెట్ల పన్నులను రద్దు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రోత్సహిస్తున్నారని వెల్లడించారు. గౌడ వృత్తిదారులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి ప్రభుత్వం పూర్తి అండదండలు అందిస్తుందని తెలిపారు.

కాంగ్రెస్‌కు సుస్మితా దేవ్ రాజీనామా

న్యూఢిల్లీ, ఆగష్టు 16:త్వరలో ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్న వేళ.. కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మాజీ ఎంపీ సుస్మితా దేవ్ కాంగ్రెస్ పార్టీని వీడారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి లేఖ రాశారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సుస్మితా దేవ్ త్వరలోనే తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సుస్మితా దేవ్ సోమవారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీతో భేటీ అవ్వనున్నట్లు తెలుస్తోంది.సుస్మితా దేవ్ 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై అసోంలోని సిల్చార్ స్థానం నుంచి పోటీ చేసి ఎంపీగా గెలుపొందారు. తర్వాత ఆమెకు పార్టీ అధిష్ఠానం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ బాధ్యతలు సైతం అప్పగించింది. అసోం అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకంపై అసంతృప్తిగా ఉన్న సుస్మితా దేవ్ పార్టీని వీడతారంటూ వచ్చిన వార్తలను కాంగ్రెస్ ఖండించింది. అయితే, అసోం అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సుస్మితా దేవ్ రాజీనామా చేయడం ప్రాధాన్యత ఏర్పడింది. రాజీనామాకు ముందు ఆమె వాట్సాప్ గ్రూప్‌ల నుంచి వైదొలిగారు.

మెరిసిపోతున్న దళిత వాడలు.. మురిసిపోతున్న ఆడపడుచులు

హుజురాబాద్, ఆగష్టు 16: హుజూరాబాద్ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. దళిత వాడలు మెరిసిపోతున్నాయి. ఆడపడుచులు మురిసిపోతున్నారు. దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో హుజూరాబాద్‌లోని దళిత కుటుంబాలు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటిని సుందరంగా అలంకరించుకున్నారు. తమ నివాసాల ముందు రంగవల్లులు వేసి.. దళిత బంధు అని చక్కగా రంగులు వేశారు. జై కేసీఆర్.. జై తెలంగాణ.. అనే పదాలు రాసి.. గులాబీ పార్టీపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అలా దళిత వాడలు రంగవల్లులతో మెరిసిపోతున్నాయి. ప్రతి ఇంటికి మామిడి తోరణాలు కట్టి సంబురాలు జరుపుకుంటున్నారు. కొన్ని కాలనీలను అద్భుతమైన డెకరేషన్ చేసి దళిత బంధుకు స్వాగతం పలుకుతున్నారు. కేసీఆరే మా దేవుడు అంటూ కొలుస్తున్నారు.

అండమాన్ నికోబార్ కమాండ్‌లో 'ఆజాది కా అమృత్ మహోత్సవ్' వేడుకలు

న్యూఢిల్లీ, ఆగష్టు 16:దేశంలోని ఏకైక జాయింట్ ఫోర్సెస్ కమాండ్ అండమాన్ నికోబార్ కమాండ్ (ఎఎన్‌సి) 75 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అండమాన్ నికోబార్ దీవుల్లోని 50 మారుమూల ద్వీపాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించింది. 2021 ఆగస్టు 13-15 మధ్య కమాండ్‌కు చెందిన అన్ని భాగాల ద్వారా అనగా ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మరియు ఇండియన్ కోస్ట్ గార్డ్ ద్వారా జెండా ఆవిష్కరణ వేడుక జరిగింది. అండర్సన్ ద్వీపం, క్లైడ్ ద్వీపం, గ్రేట్ ద్వీపం, ఇంటర్మీడియట్ ద్వీపం, నార్త్ సెంటినెల్ ద్వీపం, నార్త్ రీఫ్ ద్వీపం, సౌత్ సెంటినెల్ ద్వీపం మరియు సౌత్ రీఫ్ ద్వీపంలో కూడా జాతీయ జెండాను ఎగురవేశారు.

అండమాన్ మరియు నికోబార్ దీవుల నుండి ఐఎన్ఎస్ బాజ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేశారు మరియు ఐఎన్ఎస్ బాజ్‌లో జాతీయ గీతాన్ని ఆలపించారు. ఇందులో ఏఎన్‌సిలోని నాలుగు భాగాల నుండి 75 మంది సిబ్బంది పాల్గొన్నారు. సైనిక సంప్రదాయాల ప్రకారం ఉమ్మడిగా డ్రిల్ కూడా నిర్వహించారు.

అమెరికా నుంచి వస్తున్న రెండు ఎయిరిండియా విమానాలు దారిమళ్లింపు..!

న్యూఢిల్లీ, ఆగష్టు 16:తాలిబన్‌ల ఆక్రమణలోకి వెళ్లిన ఆఫ్ఘనిస్థాన్‌లో గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో అక్కడి అధికారులు ఎయిర్ స్పేస్‌ను మూసివేశారు. దాంతో అమెరికా నుంచి భారత్‌కు వస్తున్న రెండు ఎయిర్ ఇండియా విమానాలను (ంతితీ ఎనితిటజీ టశ్రీతిణష్టబిబ) దారిమళ్లించారు. చికాగో నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఏఐ-126 విమానాన్ని ఆఫ్ఘన్ గగనతలం మూతపడటంతో గల్ఫ్ ఎయిర్‌స్పేస్‌లో మళ్లించారు. ఆ విమానం షార్జాలో ల్యాండ్ అయ్యి ఇంధనాన్ని నింపుకోనుంది. అనంతరం భారత్‌కు బయలుదేరనుంది.

ఇక శాన్ ఫ్రాన్సిస్కో నుంచి బయలుదేరిన మరో ఎయిర్ ఇండియా విమానం ఏఐ-174ను కూడా ఆఫ్ఘన్ ఎయిర్‌స్పేస్‌కు బదులుగా గల్ఫ్ ఎయిర్ స్పేస్‌కు మళ్లించారు. మరి కాసేపట్లో ఆ విమానం కూడా షార్జాలో ల్యాండ్ కానుంది. కాగా, తాలిబన్‌లు ఆదివారం ఆఫ్ఘనిస్థాన్‌పై పూర్తి పట్టుసాధించారు. రాజధాని కాబూల్‌ను కూడా హస్తగతం చేసుకోవడంతో దేశం మొత్తం వాళ్ల చేతుల్లోకి వెళ్లినట్లయ్యింది. ఈ క్రమంలో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

బెస్ట్ వైద్యాధికారిగా ప్రశంసాపత్రం అందుకున్న డాక్టర్ మహేశ్వరరావు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16:(నేటినిజం ప్రతినిధి): విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేములవాడ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ మహేష్ రావు కు బెస్ట్ వైద్యాధికారి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఆదివారం రాజన్న సిరిసిల్లా పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే రమేశ్ బాబు కలెక్టర్ కృష్ణభాస్కర్ ప్రశంసాపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అధికారులు అభినందించారు

ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందుకున్న ఫార్మసిస్ట్ గౌస్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): 75 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఫార్మాసిస్ట్ మహ్మద్ గౌస్ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గానుగుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మహ్మద్ గౌస్ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి కేటీఆర్ఎమ్మెల్యే రమేశ్ బాబు , కలెక్టర్ కృష్ణభాస్కర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై మంత్రి కెటిఆర్ నుండి అవార్డు అందుకున్న మహ్మద్ గౌస్ కు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ రావు ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది అభినందించారు.

మేధా చత్రవృతి యోజన కింద ద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు అందజేత

హైదరాబాద్ , ఆగష్టు 16:భారతదేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ ఆయిల్ పదో తరగతి పరీక్షల్లో అగ్ర స్థానంలో నిలిచిన విద్యార్థినులకు మేధా చత్రవృతి యోజన కింద స్కాలర్‌షిప్‌లను అందజేసింది. 30 రాష్ట్ర, కేంద్ర విద్యా బోర్డులలో పదో తరగతి పరీక్షలలో ప్రతిభావంతులైన విద్యార్థినులకు ఇచ్చారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆజాది కా అమృత్ మహోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీని నదుద్దేశంతో ప్రారంభించామని తెలిపారు. ఇది 2020/2021 పదో తరగతి బోర్డు పరీక్షలకు హాజరైన 2,250 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. మేధా చత్రవృతి యోజన కింద 2.25 కోట్లు పంపిణీ చేయనున్నామని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్ కింద గ్రహీతకు రూ. పదివేలు, సర్టిఫికెట్ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ వారి ఉన్నత చదువులకు ప్రేరణగా కూడా పని చేస్తోందన్నారు. విద్యా శాఖ సిఫార్సు చేసిన మెరిట్ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు ప్రదానం చేయనున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో మెరిటోరియస్ గర్ల్ స్టూడెంట్‌లకు అవార్డులను ఇండియన్ ఆయిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధిపతి ఆర్ఎస్ఎస్ రావు అందజేశారన్నారు. ఈ స్కాలర్‌షిప్‌లు బాలికల విద్యా లక్ష్యాలను సాధించే దిశగా నడిపిస్తాయన్నారు. ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకుంటారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. చదువుకున్న అమ్మాయిలు బలమైన కుటుంబాలు, సంఘాలు, ఆర్థిక వ్యవస్థలను నిర్మిస్తారనే మా నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందన్నారు.

ఖైదీలకు క్రీడాంశాలలో శిక్షణ 'పరివర్తన్' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇండియన్ ఆయిల్

హైదరాబాద్ , ఆగష్టు 16: జైళ్లలో గడుపుతున్న ఖైదీలకు అత్యుత్తమ జీవితం అందించేందుకు ఇండియన్ ఆయిల్ ఇప్పుడు పరివర్తన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన జైళ్లలో, ఎంపిక చేసిన క్రీడాంశాలలో ఖైదీలకు శిక్షణను ఈ కార్యక్రమం ద్వారా అందించనున్నారు. ఈ కేంద్రాన్ని ముఖ్య కారాగారం, చంచల్‌గూడా వద్ద నేడు ఇండియన్ ఆయిల్ సంస్థ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర జైళ్లు, సంస్కరణల సేవల డైరెక్టర్ జనరల్ రాజీవ్ త్రివేది ; తెలంగాణా రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ వై రాజేష్ మరియు ఇండియన్ ఆయిల్? తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ స్టేట్ హెడ్, ఆర్ఎస్ఎస్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్రింద, ఇండియన్ ఆయిల్ సంస్థ , సంబంధిత రాష్ట్రాల జైళ్ల శాఖలతో కలిసి బాడ్మింటన్, వాలీబాల్, చెస్, టెన్నీస్, క్యారమ్ వంటి అంశాలలో శిక్షణను జైళ్లలో అందించనుంది. తద్వారా ఖైదీల శారీరక, మానసిక ఆరోగ్యంను వృద్ధి చేయనుంది.ఈ వినూత్న కార్యక్రమాన్ని భారతదేశపు 75 వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల వేళ ప్రారంభించడం ద్వారా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను వేడుక చేశారు.నాలుగు వారాల పాటు జరిగే శిక్షణా కార్యక్రమంలో 129 మంది ఖైదీలకు ఆయా క్రీడాంశాలకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలను తెలుపడంతో పాటుగా, స్థానిక పోటీలలో పాల్గొనేందుకు తగిన అవకాశం కల్పిస్తారు. అదే సమయంలో ప్రశాంతతనూ అందిస్తారు. ఈ కార్యక్రమంలో శిక్షణలో పాల్గొన్న అభ్యర్థుల ఆత్మవిశ్వాసం, నమ్మకం పెంపొందించనుంది. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న అభ్యర్థులకు తగిన క్రీడా సామాగ్రి అందించడంతో పాటుగా అవసరమైన కిట్స్‌ను సైతం అందించనుంది.ఇండియన్ ఆయిల్‌కు చెందిన అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించనున్నారు. ఈ కోచ్‌లలో బాడ్మింటన్ ప్లేయర్లు అభిన్ శ్యామ్ గుప్తా (అర్జున అవార్డు గ్రహీత) ; తృప్తి మురుగుండీ (కామన్‌వెల్త్ క్రీడల పతకధారి మరియు ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత) ; ఎస్ అరుణ్ విష్ణు (జాతీయ చాంఫియన్) ; మహిళల గ్రాండ్ మాస్టర్ పద్మిని రౌత్ (చెస్) ; టెన్నీస్ క్రీడాకారులు రష్మీ చక్రవర్తి (జాతీయ చాంఫియన్) మరియు సుప్రసిద్ధ క్యారమ్ క్రీడాకారులు రమేష్ బాబు, ఎస్ పరిమళ దేవి శ్రీనివాస్ ఉన్నారు. "దేశవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో సామాజిక హిత కార్యక్రమాలను చేయడంలో అగ్రగామిగా ఇండియన్ ఆయిల్ ఉంది. పరివర్తన్ కార్యక్రమాన్ని ఖైదీలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటుగా వారి మానసిక సంక్షేమమూ మెరుగుపరచాలనే లక్ష్యంతో ఆరంభించాం" అని శ్రీ శ్రీకాంత్ మాధవ్ వైద్య, ఛైర్మన్ అన్నారు,ఆయనే మాట్లాడుతూ " ఇండియన్ ఆయిల్ యొక్క ముఖ్య విలువలైనటువంటి సంరక్షణకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ఆరంభించాం. ఖైదీలు మరియు జైళ్లలో శిక్ష అనుభవించి బయటు వచ్చిన నేరస్తులకు సైతం మా ఇంధన స్టేషన్‌ల వద్ద కస్టమర్ అటెండెంట్లుగా ఉపాధి అవకాశాలను అందించాలనే లక్ష్యంతో మేము ఆరంభించిన కార్యక్రమాలకనుగుణంగా ఇది ఉంటుంది.." అని వివరించారు. " జైలు ఖైదీలను సమాజంలో అంతర్భాగంగా మలిచే కార్యక్రమాలను నిర్వహించడం తెలంగాణా రాష్ట్రంలో జైళ్ల శాఖ పనితీరులో అంతర్భాగంగా ఉంది. జైళ్లతో అనుబంధమై ఉన్న సామాజిక అపోహలను మార్చడంపై దృష్టి సారించాము. దేశవ్యాప్తంగా ఇండియన్ ఆయిల్ మరియు జైళ్ల శాఖ నడుమ వ్యాపార అనుబంధం ప్రారంభమైంది ఇక్కడే ! ఈ పరివర్తన్ కార్యక్రమం కోసం ఇండియన్ ఆయిల్ మరోమారు ఇక్కడకు రావడం మాకు గర్వకారణంగా ఉంది. ఖైదీలను సమాజంలో అంతర్భాగం చేసేందుకు ఈ కార్యక్రమం భరోసా అందించనుంది" అని తెలంగాణా రాష్ట్ర జైళ్లు మరియు కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజీవ్ త్రివేది అన్నారు. మొదటి దశలో, పరివర్తన్ కార్యక్రమాన్ని చంచల్‌గూడా కేంద్ర కారాగారం (హైదరాబాద్) ; పుజాల్ కేంద్ర కారాగారం (చెన్నై), పూజాపూరా కేంద్ర కారాగారం (త్రివేంద్రం), ప్రత్యేక జైలు (భువనేశ్వర్) మరియు సర్కిల్ జైల్ (కటక్) వద్ద నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఖైదీలకు జైళ్ల శిక్షతోఉన్న అవమానాన్ని అధిగమించడానికి మరియు జైళ్ల నుంచి విడుదలైన తరువాత సమాజంలో సజావుగా తిరిగి చేరడాన్ని ఇది లక్ష్యంగా చేసుకుంది. ప్రస్తుతం ఖైదీలతో పాటుగా తమ శిక్షాకాలం పూర్తి చేసిన వ్యక్తులను కస్టమర్ అటెండెంట్లుగా తమిళనాడు, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్తాన్‌లలో 30 ఇండియన్ ఆయిల్ ఔట్‌లెట్ల వద్ద ఉద్యోగకార్యకలాపాలను నెరవేరుస్తున్నారు.

రెచ్చిపోయిన దొంగలు : బ్యాంకుకు కన్నం వేసి భారీగా నగదు చోరీ

గుంటూరు,ఆగష్టు 16: గుంటూరులో సినీఫక్కీలో దొంగలు బ్యాంకుకు కన్నం వేసి భారీగా నగదు కొల్లగొట్టారు. నగరంలోని గాంధీపార్క్ వద్ద హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అర్ధరాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. చోరీకి పక్కాగా ప్రణాళిక వేసిన దొంగలు ఆదివారం రాత్రి చాకచక్యంగా బ్యాంకులోని ప్రవేశించి గ్యాస్ కట్టర్‌తో లాకర్ కట్ చేశారు. లాకర్‌లోని దాదాపు రూ. 25 లక్షల నగదును అపహరించారు. బ్యాంకు దోపిడీ చేసేందుకు ముందుగానే పతకం పన్నినట్లు దొంగతనం చేసిన తీరును పరిశీలిస్తే స్పష్టమవుతున్నది. బ్యాంకు లోపల సీసీ కెమెరాలను ధ్వంసం చేసి స్ట్రాంగ్‌రూంకు రంధ్రం చేసి లాకర్లను పగులగొట్టినట్లు తెలిసింది. ఉదయం గుర్తించిన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, క్లూస్‌టీం ఆధారాలు సేకరించాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో చిక్కుకున్న భారతీయులు.. రక్షించాలంటూ కేంద్రానికి సీఎం లేఖ

హైదరాబాద్ , ఆగష్టు 16:అఫ్గానిస్థాన్ మొత్తం ఇప్పుడు తాలిబన్‌ల చేతిలో చిక్కుకుని విలవిలలాడుతోంది. దీంతో అన్ని దేశాల ప్రజలు పెట్టే బెడా సర్దుకుని స్వదేశాలకు ఫ్లైటెక్కేస్తున్నారు. భారతీయులు కూడా త్వరగా ఇండియా వచ్చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే ఎయిర్ ఇండియా గగన తలాన్ని మూసివేయడంతో అక్కడి భారతీయులకు షాక్ తగిలింది.

ఈ మేరకు అఫ్ఘనిస్తాన్‌లో చిక్కుకున్న 200 మంది సిక్కులను రక్షించాలని పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు అక్కడి గురుద్వారాలో తలదాచుకుంటున్న సిక్కులను వెంటనే స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేయాలని విదేశాంగ శాఖను ట్విట్టర్‌లో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వారిని ఇక్కడకు రప్పించేందుకు అన్నివిధాల కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎన్‌జీటీ బెంచ్ సంచలన వ్యాఖ్యలు : ఏపీ అధికారులను జైలుకు పంపొచ్చా..

అమరావతి, ఆగష్టు 16: ఏపీ ప్రభుత్వంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) సంచలన వ్యాఖ్యలు చేసింది. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో తప్పుడు సమాచారం ఇచ్చిన ఏపీ అధికారులను జైలుకు పంపొచ్చా అంటూ వ్యాఖ్యానించింది. రాయలసీమ ఎత్తిపోతలపై ఎన్టీటీ చెన్నై ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఫొటోలను పరిశీలించింది. ఇంకా కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)పరిశీలన నివేదిక అందలేదని తెలిపింది. ఏపీ జరిపిన పనులపై తెలంగాణ ప్రభుత్వం ఫొటోలు సమర్పించింది. చాలా వరకు పనులు పూర్తి చేశారని తెలంగాణ ప్రభుత్వం ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించింది.

ఏపీ చీఫ్ సెక్రటరీ కోర్టుకు అబద్ధాలు చెబుతున్నారని, కేఆర్ఎంబీ నివేదికలో పనులు జరిగినట్లు ఫొటోలతో సహా పేర్కొన్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కేంద్ర పర్యావరణ శాఖ నివేదిక సమర్పించకపోవడంపై ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. జూన్‌లో ఆదేశాలు ఇస్తే ఇప్పటివరకు ఎందుకు నివేదిక ఇవ్వలేదని ప్రశ్నించింది. ఏపీతో కుమ్మక్కయ్యారా.! అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫోటోలు పరిశీలిస్తే పనులు ఎక్కువగానే జరిగినట్లు తెలుస్తున్నదని ధర్మాసనం పేర్కొంది. నివేదిక అందకుండా ఆదేశాలు ఇవ్వలేమని ఎన్జీటీ ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఆ లోపు నివేదికలు, అభ్యంతరాలు సమర్పించాలని ఆదేశించింది.

కొవిడ్ నిబంధనలు పాటించకపోతే మళ్లీ లాక్‌డౌన్..!

ముంబై, ఆగష్టు 16:: ప్రజలు కొవిడ్ నిబంధనలు పాటించకపోతే మహారాష్ట్రలో మళ్లీ లాక్‌డౌన్ తప్పదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాకరే హెచ్చరించారు. ఆదివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రసంగిస్తూ.. కరోనా మహమ్మారితో పోరాటం కూడా స్వాతంత్ర్య పోరాటం లాంటిదేనని వ్యాఖ్యానించారు. ఈ మధ్య కొత్తగా నమోదయ్యే కరోనా కేసుల సంఖ్య తగ్గడంతో కొవిడ్ ఆంక్షలను ఎత్తివేశామని, ప్రజలు సరిగా నిబంధనలు పాటించకపోతే వైరస్ మళ్లీ విజృంభిస్తుందని, అదేగనుక జరిగితే మళ్లీ ఆంక్షలు విధించక తప్పదని ఉద్ధవ్ పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆంక్షలు ఎత్తివేసినందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఉద్ధవ్ ఠాకరే సూచించారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా మహమ్మారి మళ్లీ ప్రబలే ప్రమాదం ఉన్నదన్నారు. నిరంతరం వ్యాక్సినేషన్ కొనసాగుతున్నా, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉన్నా.. మాస్క్ ధరించడం, సామాజిక దూరం పాటించడం లాంటి కరోనా నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. లేదంటే కేసులు పెరుగుతాయని, అప్పుడు మళ్లీ ఆంక్షలు విధించాల్సి వస్తుందని అన్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..!!

సంగారెడ్డి, ఆగస్టు 16 (నేటినిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ వందనాన్ని స్వీకరించారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధిని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు కాళేశ్వరం ,మిషన్ భగీరథ, రైతుబంధు ,రైతు బీమా, తదితర పథకాలతో ఏ విధంగా అద్భుతాలను సృష్టించారన్నారు. అదే అంకురిత దీక్ష తో దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా ఆర్థిక సహాయం మరియు దిశానిర్దేశం చేసే అద్భుతమైన "దళిత బంధు" పథకం రూపొందించారన్నారు.

ఈ పథకంలో అర్హులైన ఎస్సీ కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించ బడుతుందన్నారు. ఈ పథకంలో అర్హులైన అన్ని దళిత కుటుంబాలకు దశలవారీగా లబ్ధి పొందేలా అమలు చేయనున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఇతర అద్భుతమైన పథకాల మాదిరిగానే దళిత బంధు పథకం దేశానికి ఆదర్శంగా నిలిచి దళితుల కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరుస్తాయని ఆయన విశ్వసిస్తున్నాననీ అన్నారు.

అనంతరం జిల్లాకు సంబంధించిన రుణమాఫీ చెక్కును జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారి కి అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

సంగారెడ్డి జిల్లా తారా డిగ్రీ కళాశాల విద్యార్థి షమీం ఉస్మానియా యూనివర్సిటీ లో టాప్ ర్యాంక్ సాధించినందుకు గాను ప్రశంసా పత్రము ,పదివేల నగదు పురస్కారాన్ని అందజేశారు.అవుసుల భానుప్రకాష్ రచించిన అమృత మూర్తులు దేశభక్తి కావ్యాన్ని ప్రొటెం ఛైర్మన్ ఆవిష్కరించారు. ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో జిల్లానుండి రాష్ట్ర స్థాయిలో ఎంపికైన నలుగురు విద్యార్థులను అభినందించి, వారి ఇన్నోవేషన్ ప్రదర్శనను తిలకించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన సందర్శించారు.

పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.అంతకుముందు వివిధ శాఖలు శకటాలను ప్రదర్శించారు. శకటాలను ప్రదర్శించారు .ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ రమణ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, అదనపు ఎస్పీ, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మాజీ శాసనసభ్యులు చింతా ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, గ్రంధాలయ చైర్మన్ నరహరి రెడ్డి, జిల్లా అధికారులు , సిబ్బంది,ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం , అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది.
-తెలంగాణ శాసన మండలి ప్రొటెం చైర్మన్ వి. భూపాల్ రెడ్డి.

మన విదేశాంగ విధానాన్ని సమీక్షించుకోవాలి: శరద్ పవార్

న్యూఢిల్లీ, ఆగష్టు 16:పొరుగు దేశాలతో మన విదేశాంగ విధానాన్ని సమీక్షించుకోవాల్సిన సమయం వచ్చిందని ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ అన్నారు. ఒకప్పుడు పాకిస్థాన్, చైనా మినహా భారత విదేశాంగ విధానం వల్ల మిగతా పొరుగు దేశాలతో మంచి సంబంధాలు కలిగినట్లు చెప్పారు. అయితే నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలతో ఈ పరిస్థితి మారిందని చెప్పారు. మన పొరుగు దేశాలకు సంబంధించి మన విదేశాంగ విధానం ఎంత ప్రభావవంతంగా ఉన్నదో అన్నదానిపై సమీక్షించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. పొరుగు దేశమైన ఆఫ్ఘనిస్థాన్‌ను తాలిబన్లు తమ నియంత్రణలోకి తెచ్చుకున్న తాజా పరిణామాల నేపథ్యంలో శరద్ పవార్ సోమవారం ఈ మేరకు వ్యాఖ్యానించడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

దళిత బంధు పథకంతో దళితుల్లో నూతన క్రాంతి : గుర్రాల నాగరాజు

హైదరాబాద్ , ఆగష్టు 16: వెలివాడల బతుకులకు ఆర్థిక పునర్జీవనాన్ని కల్పించి దళిత సోదరులు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేసేందుకు సీఎం కేసీఆర్ దళిత యజ్ఞానికి పూనుకున్నారు. ఈ రోజు హుజురాబాద్‌లో దళితబంధు పథకాన్ని సీఎం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం వల్ల ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు కేటాయించడంతో దళితులు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందన్నారు. చారిత్రాత్మకమైన సందర్భానికి తెరలేపిన దళితోద్ధారకుడు సీఎం కేసీఆర్ అని ప్రశంసించారు.

ఈ నిర్ణయం దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకొని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాలు కూడా తెలంగాణ బాట పట్టడం ఖాయమని ఆయన అన్నారు. ఈ పథకంతో దళితుల్లో నూతన క్రాంతి వెల్లివిరుస్తుందన్నారు. అద్భుతమైన పథకాన్ని తీసుకొచ్చిన సీఎం కేసీఆర్‌కు ఆయన కృజ్ఞతలు తెలిపారు.

ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ సోమవారం సందర్శించారు.ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలు, తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రగతిలో ఉన్న లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకు, ఆక్సిజన్ జనరేషన్ ట్యాంకు నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వారం రోజుల్లోగా ప్రగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని అన్నారు. ఆక్సిజన్ జనరేషన్ ట్యాంకు నిర్మాణాన్ని 2 రోజుల్లోగా పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే యంత్రాంగానికి తెలియజేయాలని "కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డా. మహేష్ రావు, తదితరులు ఉన్నారు.

మహారాష్ట్రలో మరో 10 డెల్టా ప్లస్ కేసులు..!

ముంబై, న్యూఢిల్లీ, ఆగష్టు 16: మహారాష్ట్రలో డెల్టా ప్లస్ రకం (ఆవక్రీబిజీ జూక్రీబీబ లజీతీతిజీనిబి) కరోనా వైరస్ చాపకింద నీరులా విస్తరిస్తూనే ఉన్నది. తాజాగా అక్కడ మరో 10 మంది కరోనా బాధితుల్లో డెల్టా ప్లస్ వేరియంట్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అందులో కొల్హాపూర్‌కు చెందిన వారు ఆరుగురు, రత్నగిరికి చెందిన వారు ముగ్గురు ఉన్నారు. మరో కేసు సింధుదుర్గ్‌లో బయటపడినట్లు మహారాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఇవాళ కొత్తగా బయటపడిన 10 డెల్టా ప్లస్ వేరియంట్ కేసులతో కలిపి మహారాష్ట్రలో మొత్తం డెల్టా ప్లస్ కేసుల సంఖ్య 76కు చేరిందని తెలిపారు.

ఉత్తమ సర్పంచ్‌గా జైపాల్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం చెక్కపెల్లి గ్రామంలో సర్పంచ్ అడ్డిక జైపాల్ రెడ్డి ఉత్తమ సర్పంచ్ గా ఎంపికయ్యారు . ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే రమేశ్ బాబు,కలెక్టర్ కృష్ణభాస్కర్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ గా ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు .సర్పంచ్ కు ప్రశంసాపత్రం రావడం పట్ల రూరల్ లోని ప్రజాప్రతినిధులు , నాయకులు , గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .

ఉత్తమ సర్పంచ్‌గా ప్రశంసా పత్రం అందుకున్న రుద్రవరం సర్పంచ్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16:(నేటినిజం ప్రతినిధి): 75 వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సిరిసిల్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరేడ్ గ్రౌండ లో వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ సర్పంచ్ ఉత్తమ సర్పంచ్ గా ఉరి డి రాంరెడ్డి జిల్లా మంత్రి కేటీఆర్ స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు,జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలుఅందుకున్నారు .మంత్రి కేటీఆర్ నుండి అవార్డును అందుకున్న సర్పంచ్ కు మండల అధికారులు ప్రజాప్రతినిధులు మండల ప్రజలు అభినందించారు .

ఆహ్వానం
సాధన సాహితీ స్రవంతి - శ్రీ త్యాగరాయ గానసభ
సంయుక్త ఆధ్వర్యంలో



పద్యభాషి, పద్యమౌళి
డా॥ రాధశ్రీగారు రచించిన
'రమణాచార్య శతకము'
ఆవిష్కరణ మరియు అంకితోత్సవ సభ

తేది : 18-08-2021 బుధవారం సా॥ 6-00 గంటలకు
వేదిక : కళా సుబ్బారావు కళావేదిక (శ్రీ త్యాగరాయ గానసభ) హైదరాబాద్

ముఖ్య అతిథి : శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారు
ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉప సభాపతి
సభాధ్యక్షులు : డా॥ కసిరెడ్డి వెంకటరెడ్డి గారు
విశ్రాంత ఆచార్యులు, తెలుగు శాఖ, ఉస్మానియా